ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
మార్చి 15, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## గ్రూప్-3లోనూ పురుషులే 'టాప్'

- మొదటి పది ర్యాంకుల్లో ఒక్కరే మహిళ
- టాప్ 92 ర్యాంకుల్లో పది మంది మహిళలకే చోటు
- గ్రూప్-3 మార్కులు, జీఆర్ఎల్ విడుదల చేసిన టీజీపీఎస్సీ
- దరఖాస్తులు 5,36,400.. పరీక్ష రాసినవారు 2,67,921 మంది
- 18,364 మంది అనర్హత. 2,49,557 మంది జీఆర్ఎల్ విడుదల
- గ్రూప్-1, 2, 3లోనూ టాపర్లుగా నిలిచిన కొందరు అభ్యర్థులు
- దీంతో కొన్ని కిందిస్థాయి పోస్టులు మిగిలిపోయే అవకాశం



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 కొలువుల భర్తీ కోసం నిర్వహించిన అర్హత పరీక్షల ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) శుక్రవారం విడుదల చేసింది. గ్రూప్-2 లాగే గ్రూప్-3 పరీక్షల్లోనూ పురుషులే ఆధిపత్యం కనబరిచారు. ఈ ఫలితాల్లో టాప్ 10 ర్యాంకుల్లో ఒకే ఒక్క మహిళ ఉన్నారు. టాప్ 92లో పది మంది మహిళలు మాత్రమే నిలిచారు. మొత్తం 450 మార్కులకు గాను మొదటి ర్యాంకు సాధించిన వ్యక్తి 339.239 మార్కులు సాధించాడు. గ్రూప్-2లో టాప్ 31 ర్యాంకుల్లో ఒక్క మహిళ కూడా లేని విషయం తెలిసిందే. 18 వేల మందికి అనర్హత మొత్తం 1,388 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ 30 డిసెంబర్, 2022లో నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఉద్యోగాల కోసం 5,36,400 మంది దరఖాస్తు చేసుకున్నారు. గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో పరీక్షులు నిర్వహించారు. గ్రూప్-3లో మూడు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు 150 మార్కులు. ఈ పరీుక్షల ఫలితాలు, జనరల్ ర్యాంకింగ్ లిస్టు(జీఆర్ఎల్), మాస్టర్ క్వశ్చన్ పేపర్లు, ఫైనల్ కీ, ఓఎంఆర్ షీట్ స్కాన్డ్ కాపీలను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో

(మిగతా 2వ పేజీలో)



## సర్కారుపై ఏమాత్రం వెనక్కి తగ్గొద్దు!

- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్
- అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని పార్టీ నేతలకు కేసీఆర్ ఆదేశం... బయటికి పంపితే వివిధ రూపాల్లో నిరసన తెలపాలి
- 22న చెన్నైలో జరిగే భేటీలో తెలంగాణపై కేంద్ర వివక్షను ప్రశ్నించాలి
- పార్టీ రజతోత్సవాల కోసం భారీగా ఏర్పాట్లు చేయాలని సూచన
- ఎర్రవల్లి నివాసంలో కేసీఆర్‌తో కేటీఆర్ సమావేశం

హైదరాబాద్: శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం నుంచి ఎంత ఒత్తిడి ఎదురైనా ప్రధాన ప్రతిపక్షంగా బలంగా గొంతు వినిపించాలని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు పార్టీ నేతలను ఆదేశించారు. ప్రభుత్వం పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్‌ను ప్రభుత్వం ఆయుధంగా

(మిగతా 2వ పేజీలో)

## నేడు అసెంబ్లీకి కీలక బిల్లులు

### బిసి రిజర్వేషన్లు, ఎస్‌సి వర్గీకరణపై బిల్లులు ప్రవేశపెట్టనున్న మంత్రులు

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలుతెలిపే తీర్మానంపై మాట్లాడనున్న సిఎం రేవంత్

కీలక బిల్లులపై 17,18 తేదీల్లో చర్చ



హైదరాబాద్ : గవర్నర్ ప్ర సంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మాణంపై శ నివారం ఉదయం ముఖ్యమంత్రి ఎ నుముల రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడనున్నారు. ఆ తర్వాత మధ్యాహ్నం సభలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీక రణ ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. అలాగే సభలో పొట్టి శ్రీ రాములు తెలుగు యూనివర్సిటీ సవరణ బిల్లు 2025ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించ నున్నట్లు శాసనసభ కార్యాలయం విడుదల చేసిన బులి టన్ లో పేర్కొంది. ఈనె 16న ఆదివారం శాసనసభకు సెలవు. 17, 18 తే దీల్లో రెండు రోజుల పాటు బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులపై చర్చిస్తారు. అనంత రం వీటి అమలుకు కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నది. ఆతర్వాత ఈ ఆర్థిక సంవత్సరం 2025 -26 వార్షిక బడ్జెట్‌ను 19వ తేదీన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెడతారు. దీ నిని శాసనమండలిలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బా బు ప్రవేశపెడతారు. ఆతర్వాత ఉభయ సభలు ఆరోజు వాయిదా పడతాయి. దీనిపై సభ్యుల అధ్యయనం కోసం 20 వ తేదీన సభకు సెలవు ప్రకటించి తిరిగి 21, 22 తేదీల్లో రాష్ట్ర బడ్జెట్ పద్దులపై చర్చ జరుగనున్నది.

## కిమ్ జోంగ్‌ఉన్‌తో ఇప్పటికీ నాకు మంచి సంబంధాలు ఉన్నాయి: డొనాల్డ్ ట్రంప్

- కిమ్ ఒక అణుశక్తి అన్న డొనాల్డ్ ట్రంప్
- మనం అణ్వాయుధాలను తగ్గించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్య
- ఉత్తరకొరియా, ఇండియా, పాకిస్థాన్ వద్ద కూడా అణ్వాయుధాలు ఉన్నాయన్నట్రంప్



ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కిమ్ తో తనకు ఇప్పటికీ మంచి సంబంధాలు ఉన్నాయని ఆయన చెప్పారు. కానీ, కిమ్ ఒక అణుశక్తి అని వ్యాఖ్యానించారు. ఏం జరుగుతుందో చూద్దామని అన్నారు. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన

(మిగతా 2వ పేజీలో)



## ఉద్యోగాల కంటే నిరుద్యోగులు ఎన్నో రెట్లు ఎక్కువ

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో పారదర్శకత పాటించాల్సిందే

కొందరి స్వలాభం కోసం ఇతరులు నష్టపోవడానికి వీల్లేదు : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: దేశంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల కంటే వాటిని ఆశించే నిరుద్యోగులు ఎన్నో రెట్ల ఎక్కువగా ఉన్నారని సుప్రీంకోర్టు వెల్లడించింది. వాస్తవ పరిస్థితి ఇదేనని పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో పూర్తి పారదర్శకత పాటించాలని, ఆయా ఉద్యోగాలు కచ్చితంగా అర్హులకే దక్కేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. వ్యవస్థపై

(మిగతా 2వ పేజీలో)

## మనం నిలదొక్కుకోవడమే కాదు... 4 దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం

- జనసేన 12వ ఆవిర్భావ సభ
- పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద జయకేతనం సభ
- పవన్ కళ్యాణ్ ఆవేశపూరిత ప్రసంగం



జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో చిత్రాడ వద్ద నిర్వహించారు. ఈ సభలో జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. 2014లో అన్నీ తానై పార్టీ పెట్టానని, అనేక కష్టాలను ఎదుర్కొని ప్రస్థానం కొనసాగించానని వెల్లడించారు. 2019లో ఎన్నికల్లో పోటీ చేశామని... ఓడిపోయినా అడుగు ముందుకే వేశామని అన్నారు. "మనం నిలబడ్డాం... పార్టీని నిలబెట్టాం. మనం నిలదొక్కుకున్నాం... మనం నిలదొక్కుకోవడమే కాకుండా నాలుగు దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం. మనం 2019లో ఓడినప్పుడు మీసాలు మెలేశారు, జబ్బలు చరిచారు, తొడలు కొట్టారు, మన ఆడపడుచులను అవమానించారు, ప్రజలను నిరంతరం హింసించారు. ఇదేం న్యాయం అని మన జనసైనికులు, వీరమహిళలు అడిగితే, గొంతెత్తితే వాళ్లపై కేసులు పెట్టారు, జైళ్లలో పెట్టారు. నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న టీడీపీ నాయకుడ్ని అక్రమ కేసుల్లో జైల్లో బంధించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను, వారి సీనియర్ నేతలను రోడ్డు మీదికి రావాలంటే

(మిగతా 2వ పేజీలో)



## మార్చిలోనే మండుతోంది..

- 40 డిగ్రీల పైకి చేరుకున్న ఉష్ణోగ్రతలు హైదరాబాద్ వాతావరణ కేంద్రం
- సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతుందని వెల్లడి
- రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు నమోదయ్యే అవకాశముందని వెల్లడి
- హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీలు నమోదవుతోందన్న వాతావరణ కేంద్రం



## ఐస్‌క్రీమ్, కుల్ఫీలో గంజాయిని కలిపి విక్రయం.. హైదరాబాద్‌లో ఒకరి అరెస్ట్

- నిందితుడిని అరెస్టు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు
- దూల్‌పేటలో హెూలీ వేడుకలో గంజాయి ఐస్‌క్రీం, కుల్ఫీ విక్రయం
- గంజాయి బర్ఫీ, గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

# సద్క తుల్ ఫితర్ అనేది ఇస్లాం మతంలో ఒక ముఖ్యమైన దానధర్మం

**రంజాన్ పవిత్ర నెల ముగింపు మరియు ఈద్-ఉల్-ఫితర్ (రమజాన్ ఈద్) పండుగ ప్రారంభానికి ముందు చేసే విధి ఈ దానాన్ని "ఫిత్రా" అని కూడా పిలుస్తారు. ఇది ప్రతి ఇస్లాం మతస్థుడు చెల్లించాల్సిన బాధ్యత**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)




### సద్క తుల్ ఫితర్ యొక్క ప్రాముఖ్యత:

ఈ దానం ప్రధాన ఉద్దేశ్యం పేదవారికి, నిరాశ్రయులకు సహాయం చేయడం. ఈద్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో ఇది చేయబడుతుంది.రంజాన్ నెలలో ఉపవాసాలు ఉండి, ఆధ్యాత్మిక శుద్ధి పొందిన తర్వాత, ఈ దానం ద్వారా మనస్సు మరింత పవిత్రమవుతుంది. ఇది సమాజంలో సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రతి ఒక్కరూ ఈద్ పండుగను సమానంగా ఆచరించగలిగేలా చూస్తుంది. ఇస్లాం మతం ప్రకారం, సద్క తుల్ ఫితర్ చెల్లించడం ద్వారా దైవ ప్రసన్నత పొందవచ్చు మరియు పాపాల నుండి శుద్ధి పొందవచ్చు. సద్క తుల్ ఫితర్ ప్రధానంగా గోధుమలు, కిష్మిష్ (ఎండు ద్రాక్ష), ఖర్జూరాలు, లేదా డబ్బు రూపంలో చెల్లించ బడుతుంది. ఇది ఒక వ్యక్తి యొక్క ప్రాథమిక ఆహార అవసరాలను బట్టి నిర్ణయించబడుతుంది. సాధారణంగా, ఇది ఒక వ్యక్తి యొక్క ఒక రోజు ఆహార ఖర్చుకు సమానం. ప్రతి ముస్లిము వ్యక్తి ఒక సద్కతుల్ ఫిత్ర ఇవ్వాలి. ఇది ఆ వ్యక్తి, అతని భార్య, పిల్లలు మరియు కుటుంబ సభ్యుల పై లెక్కించబడుతుంది. పండుగ రోజు ఉదయాన జన్మించిన శిశువు ను కూడా లెక్క లో తీసుకోవాలి

### గణన విధానం:

సద్కతుల్ ఫిత్రను ప్రతి వ్యక్తి అర (1/2) "సా" గోధుమలు ఇవ్వాలి (అరబ్బు లలో అర (1/2) "సా" అంటే సుమారు ఒక కిలో 750 గ్రాములు (1 కేజీ.750 గ్రాములు) ఉదాహరణకు ఒక కుటుంబంలో నలుగురు అభ్యర్థులు ఉంటే (4 x 1.750 R 7Kg.) మొత్తము ఏడు కిలో గోధుమలు దానం ఇవ్వాలి లేదా వాటికి సమానమైన డబ్బు విలువ ఇవ్వాలి సద్కతుల్ ఫిత్రను రమజాన్ నెల ముగిసే ముందు, ఇద్-అల్-ఫితర్ పండుగకు ముందుగా ఇవ్వడం తప్పనిసరి.సద్క తుల్ ఫితర్ యొక్క ఆధ్యాత్మిక మరియు సామాజిక ప్రాముఖ్యతను వివరించే అనేక హదీస్ ఆధారాలు ఉన్నాయి. ఈ హదీస్ లు ఈ దానాన్ని చెల్లించడం యొక్క విధి మరియు ప్రాముఖ్యతను స్పష్టంగా వివరిస్తాయి.

దీనిని చెల్లించని వారు తమ ఆధ్యాత్మిక మరియు సామాజిక బాధ్యతలను నిర్లక్ష్యం చేసినట్లు పరిగణించబడతారు. ఇది ఒక పాపం కావచ్చు మరియు దైవ ప్రసన్నతను కోల్పోవచ్చు. అందువల్ల, ప్రతి సామర్థ్యం కలిగిన ముస్లిం వ్యక్తి తప్పకుండా సద్క తుల్ ఫితర్ ను చెల్లించాలి.

# సర్కారుపై ఏమాత్రం వెనక్కి తగ్గొద్దు!

ఎంచుకుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులంతా అసెంబ్లీ సమావేశాలకు క్రమం తప్పకుండా వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగట్టాలని స్పష్టం చేశారు. ఒకవేళ అసెంబ్లీ నుంచి బలవంతంగా బయటికి పంపినా వివిధ రూపాల్లో నిరసన తెలపాలని స్పష్టం చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో కేసీఆర్‌తో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఈ సమావేశానికి హాజరవుతారని భావించినా హెూలీ పండుగ నేపథ్యంలో కేటీఆర్ ఒక్కరే వెళ్లినట్టు పార్టీవర్గాలు తెలిపాయి.



### ముందుగా ప్లాన్‌చేసుకునే సస్పెన్షన్లు

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మా నంపై చర్చ సందర్భంగా రచ్చ చేసి బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ ఎల్పీ భేటీలోనే ప్లాన్ చేసుకున్నారని కేసీఆర్ పేర్కొన్నట్టు తెలిసింది. "అసెంబ్లీ సమావేశాల నుంచి బహిష్కరించడం ద్వారా ప్రజా సమస్యలు, ఆకాంక్షలు చర్చకు వచ్చే అవకాశం లేకుండా పోతుంది. రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లోని డొల్లతనాన్ని బయట పెట్టేందుకు సమావేశాలను ఉపయోగించుకోవాలి. దూషణలు, పరస్పర విమర్శల జోలికి వెళ్లకుండా పూర్తి అధారాలు, అంకెలతో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాలి"అని సూచించినట్టు సమాచారం.

### పార్టీ రజతోత్సవాలపైనా చర్చ

బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా కేసీఆర్ పలు సూచనలు చేశారు. వరంగల్‌లో ఏప్రిల్ 27న నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఇప్పటికే దృష్టి సారించారు. ఆ సభను విజయవంతం చేసేందుకు జరగాల్సిన కసరత్తు, నియోజకవర్గాల వారీ గా సన్నాహక సమావేశాలు, సన్నాహక కమిటీల ఏర్పాటు వంటి అంశాలపైనా కేటీఆర్‌కు కేసీఆర్ ప లు సూచనలు చేశారు. ఏర్పాట్లకు సంబంధించి త్వ రలో కేటీఆర్ అన్ని జిల్లాల ముఖ్య నేతలతో ఒక ప్ర త్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

### 22న డీఎంకే భేటీకి కేటీఆర్

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో ఈ నెల 22న చెన్నైలో జరిగే దక్షిణాది రాష్ట్రాల అఖిలపక్ష భేటీకి హాజరుకావాల్సిందిగా కేటీఆర్‌ను కేసీఆర్ ఆదేశించారు. ఆ భేటీలో బీఆర్ఎస్ పక్షాన ప్రస్తావించాల్సిన అంశాలు, పోరాట రూపాలు, ఐక్యకార్యాచరణ, అవలంబించాల్సిన విధానాలపై దిశానిర్దేశం చేశారు. తెలంగాణ పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చూపుతున్న వివక్ష, దానిపై బీఆర్ఎస్ చేసిన పోరాటాలను కూడా ప్రస్తావించాలని సూచించారు. నియోజకవర్గాల పునర్విభజన, నిధుల పంపిణీలో వివక్ష, దేశ ఆర్థిక వ్యవస్థకు దక్షిణాది రాష్ట్రాలు చేస్తున్న కంట్రిబ్యూషన్ తదితరాలపైనా దిశానిర్దేశం చేశారు.

# బీజేపీ నేతలతో రేవంత్ రహస్య భేటీల మర్మమేమి?: కేటీఆర్

హైదరాబాద్: "గల్లీలో హెూదాను మరిచి తిట్లు.. ఢిల్లీలో చిట్ చాట్లు" అంటూ సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాలు గడప దాటదు కానీ.. ఢిల్లీలో మాటలు కోటలు దాటుతున్నాయి అంటూ ట్వీట్ చేశారు. నీళ్లు లేక పంటలు ఎండి- పొలాలు బీడువారి అన్నదాతలు అరిగోస పడుతుంటే.. కనీసం సాగునీళ్లపై సమీక్ష లేకుండా ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నావ్ అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ నిలదీశారు. "39 సార్లు ఢిల్లీ పోయి మీడియా ముందు సెల్ఫ్ డబ్బా కొట్టుకునుడు తప్ప.. ఢిల్లీ నుంచి సాధించిన పని.. తెచ్చిన రూపాయి లేదు. రాహుల్ గాంధీతో నీ సంబంధాల గురించి తెలంగాణకు ఏం అవసరం.. మీ మధ్య సంబంధం ఉంటే మాకేంటి-ఊడితే మాకేంటి.. తెలంగాణకు ఒరిగేది ఏంటి?. గ్రామ గ్రామాన, గల్లీ గల్లీల్లో మీకు ఓటేసి మోస పోయాం అని జనం చివాట్లు పెడుతుంటే-చీమకుట్టినట్టు కూడా లేని నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నావ్.. మొహం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు.. ఆడ లేక పాతగజ్జెలు అన్నట్లు. హామీల అమలు చేతగాక గాలి మాటలు.. గబ్బు కూతలు." అంటూ కేటీఆర్ దుయ్యబట్టారు. మరో ట్వీట్‌లో "బీజేపీ నేతలతో కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి రహస్య సమావేశాలా.. సిగ్గు.. సిగ్గు..!. ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న వ్యక్తి అధికారిక సమావేశాలు నిర్వహించాలి కానీ ఈ చీకటి మీటింగులు పెట్టడమేంటి?" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. ఇలాంటి దిక్కుమాలిన చిల్లర రాజకీయం తెలంగాణ నేలపై ఇంతవరకు ఎప్పుడూ లేదు. ఓ వైపు బయటకు బీజేపీ నేతల తో కుస్తీపడుతున్నట్టు ఫోజులు కొట్టి, దొంగచాటుగా దోస్తీ చేసే ఈ నీచ సంస్కృతికి తెరలేపడం అత్యంత దుర్మార్గం. ఏం గూడుపుఠాణి చేయడానికి ఈ తెరచాటు సమావేశాలు నిర్వహిస్తున్నారో ముఖ్యమంత్రికి దమ్ముంటే బయటపెట్టాలి" అంటూ కేటీఆర్ సవాల్ విసిరారు. "పంటలు ఎండిపోయి



రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా, గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా ఒక్క సమీక్ష నిర్వహించే సమయం లేని సీఎంకు, ఈ రహస్య సమావేశాలకు మాత్రం టైమ్ దొరకడం క్షమించలేని ద్రోహం. కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులున్నారని రంకెలు వేసే రాహుల్ గాంధీకి, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలతో దొరికిపోయిన రేవంత్ రెడ్డిపై చర్య తీసుకునే ధైర్యం ఉన్నదా?. అట్టర్ ఫ్లాప్ ముఖ్యమంత్రిగా ముద్రపడి, ఇక ఏ క్షణంలోనైనా తన సీఎం కుర్చీ చేజారే సూచనలు కనిపించడం వల్లే చీఫ్ మినిస్టర్ బీజేపీతో ఈ చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నట్టు స్పష్టమవుతోంది. ఏడాదిన్నరలోనే రాష్ట్రాన్ని ఆగంచేసి, డర్టీ పాలిటిక్స్ చేస్తున్న ఈ రాబందు రాజకీయాలను తెలంగాణ సమాజం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో సహించదు. రెండు ఢిల్లీ పార్టీలకు కర్రుగాల్చి వాతపెడ్తది" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.





# అన్ని రంగుల కేళీ.. ఆనందాల పండుగ హెూలీ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : హయత్ నగర్ లో అంబరానంటిన హెూలీ సంబరాలు, చిన్న పెద్ద తేడా లేకుండా సహజ సిద్ధమైన రంగులతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆనందాలకు అవధులు లేకుండా ఆటపాటలతో ఆనందంగా గడిపారు. హెూలీ సినిమా పాటలతో చిన్నారులు ఆటలాడుతూ దారిలో వెళ్తున్న వారిపై రంగులు చల్లి చిన్నారులు కేరింతలు కొట్టారు హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు.

# మనం నిలదొక్కుకోవడమే కాదు... 4 దశాబ్దాల టీడీపీని కూడా నిలబెట్టాం

భయపడేలా చేశారు. ఇక నాలాంటి వాడ్ని అయితే వారు తిట్టని తిట్టు లేదు, చేయని అవమానం లేదు, చేయని కుట్ర లేదు. అసెంబ్లీ గేటు కూడా తాకలేవు అని ఛాలెంజ్ చేసి చరిచిన ఆ తొడలను బద్దలు కొట్టాం. ఏపీ అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలతోటి, పార్లమెంటులో ఇద్దరు ఎంపీలతోటి అడుగుపెట్టాం. దేశం అంతా తలతిప్పి చూసేలా 100 శాతం స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించాం... ఇవాళ జయకేతనం ఎగరేస్తున్నాం.... జై జనసేన" అంటూ పవన్ ప్రసంగించారు.

### తెలంగాణ గడ్డ పునర్జన్మనిచ్చింది: పవన్ కల్యాణ్

జయకేతనం సభలో జనసేనాని పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రస్తావన తీసుకువచ్చారు. జనసేన జన్మస్థలం తెలంగాణ అయితే... ఆంధ్రప్రదేశ్ కర్మస్థలం అని పేర్కొన్నారు. తెలంగాణ కోటి రతనాల వీణ అని కొనియాడారు. ఆ రోజున కరెంట్ షాక్ తగిలి చనిపోబోయిన తనకు కొండగట్టు ఆంజనేయస్వామి దీవెన, తెలంగాణ అన్నదమ్ముల దీవెన, తనను ప్రేమించే ప్రజలందరి దీవెన ఉన్నాయని... తద్వారా తెలంగాణ భూమి తనకు పునర్జన్మనిచ్చిందని వివరించారు. అలాంటి తెలంగాణ నేల తల్లికి హృదయపూర్వక వందనాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. బండినెక బండికట్టి అంటూ కాలికి గజ్జెకట్టిన వాడు, నేను కనిపిస్తే ఎలా ఉన్నావురా తమ్మీ అని ఆప్యాయంగా పలకరించే మన మధ్య లేని నా అన్న, మన గద్దరన్న నేల నుంచి వచ్చిన తెలంగాణ జనసైనికులకు, వీర మహిళలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మా ఆడపడుచులు, మా వీరమహిళల పోరాట స్ఫూర్తి మరువలేను. మీరు అందరి దృష్టిలో రాణి రుద్రమ్మలు. సూర్యభగవానుడి లేలేత కిరణాలు మా వీరమహిళలు... తేడా వస్తే కాల్చి ఖతమ్ చేసే లేజర్ బీమ్ లు మా జనసేన వీరమహిళలు. మీకు నేను రుణపడి ఉంటాను. జనసేన పుట్టింది తెలంగాణ గడ్డపైనే" అని పవన్ కల్యాణ్ వివరించారు.

### తమిళనాడుతో సహా భారతదేశం అంతటికీ కావాల్సింది రెండు భాషలు కాదు... బహు భాషలు కావాలి: పవన్ కల్యాణ్

జనసేన 12వ ఆవిర్భావ సభలో పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పలు భాషల్లో ప్రసంగించారు. తద్వారా, ఆయా రాష్ట్రాల్లోని తన అభిమానులను అలరించారు. ఇవాళ సీనియర్ నాయకుడు కొణతాల చెప్పినట్టుగా... నేడు హెూలీ పండుగ రోజు, జనసేన జయకేతనం సభ ఒక్కరోజే రావడం యాదృచ్ఛికం కాదు... అది భగవంతుడి నిర్ణయం అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లోనూ తనకు అభిమానులు ఉన్నారని వెల్లడించారు. ఇటీవల తాను తమిళనాడులో షణ్ముఖ యాత్ర చేసినప్పుడు మీ ప్రసంగాలు చూస్తుంటాం అని అక్కడి వారు చెప్పారని వెల్లడించారు. మహారాష్ట్రలో పర్యటించాలని దేవేంద్ర ఫడ్నవీస్ కోరారని, హర్యానాలోనూ పర్యటించాలని కోరారని వివరించారు. ఎన్డీఏ కూటమి కోసం తాను మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని... తాను ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో ఒక్కటి తప్ప అన్ని చోట్లా కూటమి గెలిచిందని తెలిపారు. ఈ క్రమంలో పవన్ హిందీ, తమిళం, మరాఠీ, కన్నడ భాషల్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా తమిళనాడు వర్సెస్ కేంద్ర ప్రభుత్వం మధ్య నెలకొన్న భాషా వివాదంపై పరోక్షంగా స్పందించారు. తమిళనాడుతో సహా భారతదేశమంతటికీ రెండు భాషలు కాదని బహుభాషలు ఉండాలని అభిలషించారు. ప్రజల మధ్య పరస్పర ప్రేమాభిమానాలు ఉండాలంటే భారతదేశానికి బహుభాషా విధానమే మంచిదని అభిప్రాయపడ్డారు. బోలో భారత్ మాతాకీ జై అంటూ నినాదం చేశారు.

# మార్చిలోనే మండుతోంది..

తెలంగాణలో ఉష్ణోగ్రతలు మార్చి నెలలోనే 40 డిగ్రీల పైకి చేరుకున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని తెలిపింది. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశముందని తెలిపింది. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీలు నమోదవుతున్నట్లు వెల్లడించింది. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో ఎండ తీవ్రతతో పాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉన్నట్లు పేర్కొంది. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపింది. శనివారం మరో ఏడు జిల్లాల్లోను 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని, ఈ జిల్లాలకూ ఎల్లో హెచ్చరికలు అమల్లోకి వస్తాయని తెలిపింది.

# ఐస్‌క్రీమ్, కుల్ఫీలో గంజాయిని కలిపి విక్రయం... హైదరాబాద్‌లో ఒకరి అరెస్ట్

హైదరాబాద్‌లోని దూల్‌పేటలో హెూలీ వేడుకల ముసుగులో గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు ఐస్‌క్రీమ్ వంటి తినే పదార్థాల్లో గంజాయిని కలిపి విక్రయిస్తున్నాడు. లోయర్ దూల్‌పేటలోని మల్చిపురాలో కుల్ఫీ, ఐస్‌క్రీమ్, బర్ఫీ స్వీటు, సిల్వర్ కోటెడ్ బాల్స్‌లో గంజాయితో సంబరాలు చేసుకున్నారు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ ఎస్టీఎఫ్ పోలీసులు దాడులు నిర్వహించారు. 100 కుల్ఫీ, 72 బర్ఫీ స్వీట్లు, కొన్ని సిల్వర్ కోటెడ్ బాల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఐస్‌క్రీమ్, కుల్ఫీ విక్రయించే నిందితుడు, గంజాయితో వీటిని తయారు చేసినట్లు పోలీసులు గుర్తించారు. గంజాయి బర్ఫీ, చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు.



## హయత్ నగర్ శ్రీనివాస కాలనీలో ఘనంగా హెూలీ సంబరాలు

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

హయత్ నగర్ శ్రీనివాస కాలనీలో ఘనంగా హెూలీ సంబరాలు ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు శ్రీనివాస్ కాలనీ కమిటీ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ రంగులు చల్లుతూ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస కాలనీ కమిటీ నాయకులు మాట్లాడుతూ ఐక్యమత్యం, స్ఫూర్తిని హెూలీ ప్రతిబింబిస్తుందని. కాలనీ ప్రజలు ఆనందంతో నిండిన ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని. శక్తిని నింపుతుందని హెూలీ పండుగ శ్రీనివాస కాలనీ ఐక్యతను మరింతగా పెంచుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, పన్నల వెంకటరెడ్డి, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ధర్మారెడ్డి, సురేందర్ రెడ్డి, కృష్ణ, నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, రాములు, వినోద్ రెడ్డి, నారాయణ, బోల్లశ్రీనివాస్, మల్లేష్ తదితరులు హెూలీ ఉత్సవంలో పాల్గొన్నారు



## మెగాస్టార్ చిరంజీవి కి యూకే జీవిత సాఫల్య పరిష్కారం గౌరవం దక్కడం అర్షనీయం

### మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కల్లెట్ల నర్సింగ్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

ప్రముఖ సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవికి యూకే అరుదైన గౌరవం దక్కింది. నాలుగు దశాబ్దాలకు పైగా సినిమా పరిశ్రమకుచేస్తున్న సేవలకు గానూ. వ్యక్తిగతంగా చేసిన దాతృత్వానికి ఆదర్శప్రాయమైన ఆయన కృషిని యూకే ప్రభుత్వం గుర్తించింది. ఈ సందర్భంగా పార్లమెంట్ లోని హౌస్ ఆఫ్ కామన్స్ లో చిరంజీవిని సత్కరించనుంది. ప్రజా సేవలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు మెగాస్టార్ చిరంజీవికి ఈ నెల 19న'జీవిత సాఫల్య పురస్కారం ప్రధానం చేయనుంది అని అన్నారు కల్లెట్ల నర్సింగ్ సాగర్



## వనస్థలిపురం మల్లికార్జున్ నగర్ లో ఘనంగా హెూలీ సెలబ్రేషన్.

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురం మల్లికార్జున్ నగర్ లో హెూలీ సెలబ్రేషన్ మిత్రులు ఘనంగా నిర్వహించారు, మిత్రులను కలిసి రంగులు చల్లుతూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ సందర్భంగా సుధం శేఖర్ సాగర్ మాట్లాడుతూ హెూలీ పండుగను మిత్రులతో కలిసి చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఐక్యమత్యం, పూర్తిని హెూలీ ప్రతిబింబిస్తుందని తెలిపారు, మిత్రులు ఆనందంతో నిండిన ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని, శక్తిని నింపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, అక్కనపల్లి వీరయ్య, రాజీవ్ గాంధీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కల్లెట్ల నర్సింగ్ సాగర్, తదితరులు పాల్గొని హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు



## పొన్నారం లో హెూలీ సంబరాలు

మందమర్రి మార్చి 14: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో రంగుల కేళి హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుండి గ్రామంలోని యువకులు మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు జరుపుకుంటూ ప్రశాంత వాతావరణంలో హెూలీ వేడుకలు నిర్వహించారు. పండుగ సందర్భంగా యువకులు చిన్నారులు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. యువకులు రంగులు చల్లుకుంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన హెూలీ వేడుకలు పలువురిని ఆకట్టుకున్నాయి. గ్రామంలోని యువకులు ఉత్సాహంగా హెూలీ వేడుకలలో పాల్గొని రంగులు చల్లుకున్నారు. ఈ కార్యక్రమంలో పెంచాల మధు, గడ్డం శ్రీనివాస్, బర్ల కిష్ట స్వామి, పెంచాల రాజు, చిందం శంకర్, పెంచాల శ్రీనివాస్, పెంచాల అనిల్, కురుమిళ్ళ శంకర్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను నిరసిసన ర్యాలీ

### ప్రజాపాలన కాదు-నియంత పాలన



మిర్యాలగూడ, మార్చి 14:- (వార్త మిర్రర్)సూర్యాపేట ఎమ్మెల్యే జి. జగదీష్ రెడ్డిని ప్రస్తుతఅసెంబ్లీ సమావేశాలు జరిగే వరకు సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకుమాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సూచన మేరకు మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి నియోజకవర్గ పార్టీ శ్రేణులు ర్యాలీగా సాగర్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా వచ్చి శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూకమిషన్లు, ఢిల్లీకి పంపే మూటలపై సభలో చర్చకు రావద్దనే బిఆర్ఎస్ సభ్యులపై ఇలాంటి దుచ్చర్య అని రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేశారన్నారు. ప్రజా కోర్టులో కాంగ్రెస్ కు శిక్ష తప్పదని మా పార్టీ సభ్యులా గొంతు నొక్కి ఏదో సాధించామన్న భ్రమలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని 420 హామీలపై నిలదీస్తుంటే ప్రభుత్వం తట్టుకోకే ఇలాంటి చర్యలు చేస్తుందని ఒక్క గొంతు నొక్కినంత మాత్రాన పోరాటం ఆగదని ప్రభుత్వ వైఫల్యాలపై సభలో, బయట నిలదీస్తూనే ఉంటారని , అసెంబ్లీ నుండి జగదీష్ రెడ్డి సస్పెన్షన్ కు నిరసనగా అంబేద్కర్ విగ్రహం దగ్గర భారీ ఎత్తున నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతు బందు జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎండి.మోహ్సిన్ అలీ, ధనావత్ చిట్టిబాబు నాయక్, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, పాలుట్ల బాబయ్య,



ధనావత్ బాలాజీనాయక్, చిర్ర మల్లయ్య యాదవ్, ఎండి. మగ్ధూమ్ పాషా, సాధినేని శ్రీనివాస రావు, ఎండి. షోయబ్, తిరుమలగిరి వజ్రం, ఎండి.మాజీద్, అంగోతు హాతీరాం నాయక్, కట్టా మల్లేష్ గౌడ్, పిసికే ప్రసాద్, జేరిపోతుల రాములు గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, సందేశీ అంజన్ రాజు, యర్రమళ్ళ దినేష్, గుండెబోయిన చందు యాదవ్, కొత్త మరెడ్డి, పేరాల కృపాకర్ రావు, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, అడ్వకేట్ ధీరావత్ రవినాయక్, దుర్గా ప్రసాద్, కోల రామస్వామి, మన్నెం శ్రీనివాసరెడ్డి, బొడ్డు నంద కిషోర్, అలగుబెల్లి గోవిందరెడ్డి, కర్ర ఇంద్రారెడ్డి, సాయన్న, తలకొప్పుల సైదులు, గౌరు శ్రీనివాస్, కొర్రపిడత లింగరాజు, జెట్టి లింగయ్య, చలికంటి యాదగిరి, శిరసనగండ్ల ఈశ్వరచారి, సచిన్ నాయక్, కోటి రెడ్డి, దుండిగాల శ్రీనివాస్, జక్క నాగేశ్వరరావు, పండిర్ల ఆంజనేయులు, రాయినిపాలెం శ్రీను, శేఖర్ రెడ్డి, కాకునూరి సైదులు, దైద జాన్సన్, రాజు, గంధం సైదులు, నాగభూషణం, రామవత్ వినోద్ నాయక్, మాధార్, వెంకులు, పేరుమాళ్ళ ధనమ్మ, ఉమా, నాగరాజు, దస్రు, దొండ రామరాజు, శంకర్ నాయక్, రవి, వీరయ్య, కొండారపు బ్రదర్స్, చంటి, నాగయ్య, సూర్యానాయక్, మాతంగి రవి, లింగంపల్లి చీరంజీవి, చదుర్ల శ్రీనివాస్, ఇమ్రాన్, సత్యనారాయణచారి, అనంతరెడ్డి, డొనేటి సైదులు, షేక్ మస్తాన్, రాబర్ట్, హరిబాబు, లచ్చునాయక్, చింటూ, నాగేందర్, నేరెళ్ళ శివ, నాంపల్లి యేసు, రాము, కొత్తపేట యల్లయ్య, యాదగిరి, పట్టాభి, వాజీద్, షేక్ ఫయాజ్, చిర్ర మల్లేష్, పల్లా బిక్షం, బుర్రి శ్రీనివాసరెడ్డి, మాలోతురవి, నాగవేల్లి యాదగిరి, కంచర్ల దయాకర్ రెడ్డి, కనకయ్య, శ్రీను, సంపత్ ఉన్నారు.



## ఘనంగా హెూలీ వేడుకలు

మందమర్రి మార్చి 14: వార్త మిర్రర్ ప్రతినిధి



రంగుల కేళి హెూలీ వేడుకలు పట్టణంలో, మండలంలోనీ పలు గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే సహజ సిద్ధమైన రంగులతో చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా చిన్నారులు ఉత్సాహంగా హెూలీ వేడుకల్లో పాల్గొని రంగులు చల్లుకుంటూ సంబరాలు నిర్వహించారు. యువకులు, మహిళలు సహజ సిద్ధమైన రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## హయత్ నగర్ శక్తి ఇన్ఫ్రా డెవలపర్స్ సభ్యుల హెూలీ సెలబ్రేషన్.

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

హయత్ నగర్ శక్తి ఇన్ఫ్రా డెవలపర్స్ సభ్యులు ఘనంగా హెూలీ సెలబ్రేషన్ నిర్వహించారు, మిత్రులను కలిసి రంగులు చల్లుతూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు, శక్తి ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత బోడ వెంకటరమణ గౌడ్ మాట్లాడుతూ హెూలీ పండుగను మిత్రులతో కలిసి చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఐక్యమత్యం, స్ఫూర్తిని హెూలీ ప్రతిబింబిస్తుందని తెలిపారు, మిత్రులు ఆనందంతో నిండిన ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని, శక్తిని నింపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడ వెంకటరమణ గౌడ్, మోహన్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, బొంగు వెంకటేష్ గౌడ్, మహేందర్ రెడ్డి, కిరణ్ గౌడ్ ,వేణు గౌడ్, మహదేవ్, దానయ్య, తదితరులు పాల్గొని హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు



## లాలాపేట్ లో కాముని దహన కార్యక్రమం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 14... లాలాపేట్ తోట కమాన్ ఆధ్వర్యంలో ఎస్ .వెంకటేష్ రావు ఆధ్వర్యంలో కాముని దహన కార్యక్రమం గత 30 సంవత్సరాలు నుంచి లోకల్ సభ్యులతోనే జరిగింది. అందులో భాగంగా రాత్రి స్థానికుల మధ్య ఘనంగా కాముని దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తునుకోజు శ్రీనివాస్ చారి, బి.మహేష్, సుదర్శన్ యాదవ్, కిషోర్ ,శ్రీనివాస్, శైలేందర్ ,శ్రవణ్, జగదీష్ రావు, చంద్రమౌళి, సభ్యులు పాల్గొన్నారు.



## మాజీ కౌన్సిలర్ ఎంఎం.ఖాన్ అంత్యక్రియలు

### సంతాపం తెలిపిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, తిప్పన

మిర్యాలగూడ, మార్చి 14:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మునిసిపల్ మాజీ కౌన్సిలర్, ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎంఎం.ఖాన్ అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించారు. బుధవారం మరణించిన ఆయన మృతదేహాన్ని గురువారం మిర్యాలగూడకు తీసుకువచ్చారు. ఆయన%జూ% రెండో కుమారుడు అమెరికా నుండి వచ్చిన వెంటనే స్థానిక మస్జీద్ ఆరాఫత్ లో నమాజ్ అనంతరం బంగారుగడ్డ ఖాభారస్తాన్ లో ఖననం చేశారు. అంత్యక్రియలలో జనం భారీగా వచ్చారు. తోలుత ఖాన్ మృతదేహన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ ఆర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డిలు మృతదేహానికి నివాలులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఎం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్రెడ్డి, డబ్బికార్ మల్లేష్, సీపీఎం పట్టణ ఒన్ టౌన్ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి మృతదేహన్ని సందర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు డి.చిట్టి బాబు, టీడీపీ నాయకులు బంటు వెంకరేశ్వర్లు, నసీరుద్దీన్ బాబా, సిపిఎం అవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హాషం, ఎండి అయూబ్, ఐద్వా నాయకులు గాదె పద్మ, వెంకట్ రెడ్డి, ఆర్. మంగారెడ్డి, ప్రసాద్, ఉన్నాం వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, ఖాజా నాజీముద్దీన్, ఎండి.అస్లాం, మాజీ కౌన్సిలర్లు క్రికెటర్ జాని, ఇలియాస్, మాజీ వైస్ చైర్మన్ మగ్దుంలున్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 14.. బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా హెూలీ వేడుకలను బిజెపి నాయకులు జరుపుకున్నారు. హెూలీ పండుగ సందర్భంగా తార్నాక లోని మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ నివాసంలో హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మేకల సారంగపాణి, సత్యనారాయణ, ప్రకాష్ గౌడ్, శ్రీధర్,రాముదర్మ, కరుణాకర్, హైమ రెడ్డి, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గోన్నారు..



## షఫీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

మిర్యాలగూడ , మార్చి 14:- (వార్త మిర్రర్) పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారి ఎండి షఫీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం తన నివాసం వద్ద ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ అనంతరం ముస్లిం సోదరులకు విందును ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణంకు చెందిన ముస్లిం మత పెద్దలు, వివిధ మసీద్ కమిటీల అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు తరలివచ్చారు. కార్యక్రమంలో మఫ్టీ రియాజ్, మౌలానా వలివుల్లా, ముఫ్టి జావీద్, అతికుర్రహ్మాన్, మహమ్మద్ అలీ, మహమ్మద్ ఫజల్, మహమ్మద్ ఫరూక్, షేక్ జావిద్, షేక్ ఇస్మాయిల్, షేక్ ఎజాస్, మహమ్మద్ ఫెరోజ్ మహమ్మద్ అర్షద్, అమీర్, ఖాజా, ఖలీద్, సమీ ఖాద్రి, మాజీ కౌన్సిలర్ సలీం, మొయిాజ్, గయాస్, యూనస్ పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన
## సీఎం రేవంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఓయూ పీఎస్ లో బీఆర్ఎస్వి నేతల ఫిర్యాదు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 14... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ,బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో బీఆర్ఎస్వి నాయకులు ఫిర్యాదు చేశారు.అనంతరం ఇఫ్లూచౌరస్త రోడ్డుపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్వి నాయకులు అరెస్టు చేసి లాలాగూడ స్టేషన్ కు,చిలకలగూడ పోలీస్ స్టేషనలకు పోలీసులు తరలించారు.ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్ ను పట్టుకొని మార్చురి కి పంపిస్తా అంటావా కేసిఆర్ హత్య కు పన్నాగాం పన్నావు కనుకే మార్చురి అని మాట్లాడ్తున్నావు తక్షణమే రేవంత్ రెడ్డి కేసీఆర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మార్చురికి దేనికోసం పంపుతావు రేవంత్ రెడ్డి నువ్ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయమన్నందుక లేక 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వమని యువత పక్షాన ప్రశ్నించినందుకా అన్నారు.గురుకుల విద్యార్థుల మరణాలు గురుంచి మాట్లాడినందుకా లేక మెడికల్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని అడిగినందుకా అన్నారు.యూనివర్సిటీ సమస్యలపై ఊసెత్తినందుకా నిరుద్యోగ భృతి పై నిలదీసినందుకు మార్చురికి పంపిస్తావా అన్నారు. రేవంత్ గుర్తుపెట్టుకో ఈరోజు నువ్వు కూర్చున్న ముఖ్యమంత్రి పీఠం కూడా కేసీఆర్ కొట్లాడి సాధించిందనేది గుర్తుపెట్టుకో అన్నారు.రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ప్రకటించిన




గ్యారెంటీలు అమలుచేయి ముందు అడ్డగోలు మాటలు కాదు కెసిఆర్ గారి పైన బీఆర్ఎస్ పార్టీ పైన అడ్డగోలుగా మాట్లాడితే ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కిరణ్ గౌడ్, వేల్పుల వెంకట్, దశరథ్ జంగయ్య, ,రమేష్ గౌడ్, ప్రశాంత్, నరేష్. శ్రీను నాయక్, రామకృష్ణ, శ్రీమాన్ నాగేందర్,నాగరాజు. అవినాష్, శ్రీకాంత్ రాహుల్, సాయి, విశాల్, కిరణ్, రెహమాత్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ద్వారానే నవభారత నిర్మాణం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 14.... కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకము ద్వారా వివిధ అంతర్జాతీయ మరియు జాతీయ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో యువత చదువుతోపాటు సమైక్యత భావనను, మానవీయ విలువలను నేర్చుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ తెలిపినారు.యువతలో జాతీయ సమైక్యత భావనను పెంపొందించడంలో భాగంగా ఒరిస్సా రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యతా శిబిరానికి తెలంగాణ రాష్ట్ర తరపున ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి కి చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీశ్వర్ కాంటినెంట్ లీడర్ గా 6 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల బృందము ఈ నెల మూడవ తారీకు నుండి 9వ తారీకు వరకు జరిగిన శిబిరానికి ప్రాతినిథ్యం వహించినారు అని వైస్ ఛాన్సర్ తెలిపినారు తెలిపినారు. అదేవిధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఒరిస్సా లోని బరంపూర్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ జాతీయ సమైక్యత శిబిరంలో 15 రాష్ట్రాలు 36 విశ్వవిద్యాలయాలు పాల్గొన్నారు అని, అందులో తెలంగాణ రాష్ట్ర బృందము గ్రూప్ డాన్స్ విభాగములో మొదటి స్థానంలో నిలవడమే కాకుండా తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని భారతదేశానికి చాటి చెప్పిందని తెలిపినారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యాసాగర్ మాట్లాడుతూ భారతదేశము విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు, ఆచారాలు, నృత్య రీతులు భాషలు, కుల, మతాలు వంటి వాటితో కూడుకున్నటువంటిదని, అటువంటి విభిన్నత కలిగినటువంటి జాతీయ సమైక్యత శిబిరములో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయస్థాయిలో నృత్య విభాగంలో మొదటి స్థానాన్ని సంపాదించి తెలంగాణ



రాష్ట్రానికి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి మంచి పేరును తీసుకుని రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసినారు. అదేవిధంగా వాలంటీర్లు క్విజ్, రంగోలి, ఫోటోగ్రఫీ, స్కిట్, పాటల పోటీ, సోలో డాన్స్ వంటి అన్ని విభాగాలలో పాల్గొని అందరి మన్ననలను పొంది, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి మంచి గుర్తింపును తీసుకురావడం పట్ల ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యాసాగర్ సంతృప్తిని వ్యక్తం చేసినారు. భవిష్యత్తులో అనేక కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ ద్వారా నిర్వహించి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ,తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపును తీసుకుని రావడానికి ఛాయ శాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు బూటకమని
## ప్రజలకు తెలిసిద్ది మీరు ప్రజాక్షేత్రంలో నిలబడలేరు.

### - ఎన్నికలు వస్తే మీకు తగిన బుద్ధి చెప్పడం ఖాయం-సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు 14నెలలు గడుస్తున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచక, రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన కెసిఆర్ పై ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తే కుదరదు అని అన్నారు. అబద్దాల హామీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజలను నట్టేట ముంచి. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక అమలు పరచలేక గందరగోళంలో ఉన్న మీరు. ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించి, జిల్లాలు ఏర్పాటు చేసి, కలెక్టర్ కార్యాలయాలు నిర్మించి, తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించి, భారతదేశంలోనే తెలంగాణలో అత్యధికంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన,కెసిఆర్ పై మీ ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే కెసిఆర్ అమలుపరిచిన సంక్షేమ పథకాలను కొనసాగించాలి, రైతులకు కేసీఆర్ అందించిన భరోసాని మీరు కొనసాగించాలి, ఇవేమీ చేయలేక దిక్కుమాలిన ప్రకటనలు చేస్తూ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు నీ ప్రకటనలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు,



## హెూలీ వేడుకలలో గడ్డి అన్నారం
## మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

ఎల్బీనగర్, 14 మార్చి: హెూలీ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజక వర్గం ప్రాంతాలలో హెూలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ లో కాలనీ వాసులతో కలిసి హెూలీ వేడుకలలో పాల్గొన్నారు. డప్పు వాయిద్యాలతో నిర్వహించిన హెూలీ వేడుకలలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి పాల్గొని కాలనీ వాసులకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ పై బీఆర్ఎస్ నిరసన

మందమర్రి మార్చి 14: వార్త మిర్రర్ ప్రతినిధి

కాంగ్రెస్ నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ రాజా రమేష్ విమర్శించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ పై నిరసన వ్యక్తం చేస్తూ రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక రాజీవ్ చౌక్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.అనంతరం ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయ కుండా కాలయాపన చేస్తుందని ఆయన మండిపడ్డారు. అసెంబ్లీ స్పీకర్ కి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని, ప్రజల సమస్యలను అసెంబ్లీలో గళం వినిపిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డినీ సస్పెన్షన్ విధించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు మొదలైందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్, నాయకులు బడికల సంపత్, రామిడీ కుమార్, పోగుల మల్లయ్య, రేవెల్లి ఓదేలు, ఆలుగుల సత్తయ్య, లు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ వాసవి వనిత
## క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు

దేవరకొండ మార్చి 14 వార్త మిర్రర్ శ్రీ వాసవి కళ్యాణ మండపంలో హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ హెూలీ సామాజిక ఐక్యత ఆనందం సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుందని, కులమతా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఆనందంగా చేసుకునే గొప్ప పండుగని, ఈ పండుగ వసంత రుతుకి ఆహ్వానం పలుకుతుందని, ప్రకృతి కొత్త చిగుళ్లతో పచ్చదనంతో నిండి కలగా కనిపిస్తుందని అని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల సహదేవ్ వనిత క్లబ్ అధ్యక్షురాలు గుమ్మడవెల్లి మహాలక్ష్మి ఐపిసీ లు లకుమారపు మల్లయ్య సుకన్య, బెల్లిదే మాధవి రవీందర్,గోవిందు కొండయ్య శైలజ డిస్టిక్ చైర్మన్ అర్థం రమేష్ డిస్టిక్ సెక్రెటరీ నీలా సంజీవ కుమార్ జోన్ చైర్మన్ నీలా బిక్షమయ్య ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసులు కోశాధికారి ఎడుకుల పుల్లయ్య వనిత క్లబ్ కార్యదర్శి వీరమల్ల భాగ్యలక్ష్మి కోశాధికారి శిలా చంద్రకళ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చేదళ్ళ వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు మరియు అన్ని సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## హెూలీ సంబురాలలో
## ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్
### శుభాకాంక్షలు తెలిపిన పలువురు

మిర్యాలగూడ మార్చి 14:-( వార్త మిర్రర్) హెూలీ వేడుకలలో భాగంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన నాయకులు, గిరిజన సంఘాలు, నియోజకవర్గ ప్రజలతో హెూలీ వేడుకల్లో శుక్రవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొన్నారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. హెూలీ రంగులు పూసుకొని గిరిజనులతో కలిసి సంప్రదాయ నృత్యం చేస్తూ సంబురాలు చేసారు. కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, పి ఆర్ టి యు, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులు, మహిళలు హెూళి పండగను మిర్యాలగూడలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అనంతరం బంజారా ఉద్యోగుల, ఉపాద్యాయులు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ను కలిసి హెూళి ఆడిపాడారు. కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు స్కైలాబ్ నాయక్, ఉద్యోగ సంఘం కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,రవినాయక్, రవితేజ నాయక్, నాగునాయక్, బాలాజీ, లక్ష్మణ్, కృష్ణకాంత్, మక్లా, సైదులు, మత్రు, భీమ్లా, వెంకన్న, శ్రీనివాస్, రాజు, హరి, కొట్యానాయక్, సీతారాం, రాము, శ్రీహరి పాల్గొన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి తో కలిసి హెూలీ సంబరాలలో ప్రెస్ రిపోర్టర్ మంద సైదులు శుభాకాంక్షలు తెలిపారు.




## హెూలీ సంబరాల్లో ఎమ్మెల్సీ
## శంకర్ నాయక్, మాజీ చైర్మన్లు భార్గవ్ నాగలక్ష్మి

మిర్యాలగూడ , మార్చి 14:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణానికి చెందిన నూతన ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ దంపతులు, మాజీ మునిసిపల్ చైర్మన్లు తిరుణగరు భార్గవ్, నాగలక్ష్మి వివిధ సంస్థలు హెూలీ సంబరాల్లో పాల్గొన్నారు. వాసవీ క్లబ్, యోగ క్లబ్ ల ఆధ్వర్యంలో రంగుల పండుగ చేసుకున్నారు. శుభాకాంక్షలు తెలుపుకున్నారు రంగులు చల్లుకున్నారు. యువకులు, విద్యార్థులు బండ్ల పై కేరింతలు కొడుతూ తిరిగారు. ఇలాంటి అవ్వాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



## ఉత్సాహంగా హెూలీ
## సంబరాలు రంగు నీళ్లల్లో తడిసిముద్దైనా యువత.

కల్వకుర్తి మార్చ్ 14 వార్త మిర్రర్ ప్రతినిధి:-రాష్ట్ర వ్యాప్తంగా హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. ఎక్కడ చూసినా రంగులమయంగా మారిపోయాయి. కల్వకుర్తి మండలం లోని భగత్ సింగ్ కాలనీ వాసులు శుక్రవారం హెూలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు. పలు చోట్ల కామదహన వేడుకలు నిర్వహించారు.హెూలీ పండుగ అంటేనే చిన్నారులకు ఎంతో ఆనందపడతారు. అలాంటి హెూలీ పండుగ రోజు చిన్న పెద్ద అనే తేడా లేకుండా రంగులు వేసుకుంటూ హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు మోదుగు పూలతో తయారు చేసిన రంగులను ఒకరికి ఒకరు చల్లుకుంటూ ఆనందంగా హెూలీ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు,ఉద్యోగస్తులు, నాయకులు,చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



## తార్నాక లేబర్ అడ్డాలో ఘనంగా హెూలీ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 14.... బీజేపీ నాయకులు కార్యకర్తలతో లేబర్ అడ్డ నాయకులతో జిహెచ్ఎంసి వర్కర్స్ తోహెూలీ సంబరాల్లో జిహెచ్ఎంసి మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి,బండ చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాండ శివారెడ్డి,కొన్నే సంపత్ రజక, శ్రీనివాస్, రాజు, మణికంత, చరణ్ రాజ్, కేదార్, రాజ్ కుమార్, జిల్లా సెక్రెటరీ మల్లికంటి వీరన్న, తార్నాక లేబర్ అడ్డా నాయకులు వెంకన్న, కనకరాజు, నరేష్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు సరికాదు

## గిరిజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్



దేవరకొండ మార్చి 14 వార్త మిర్రర్ :

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు సరికాదని గిరిజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి ను అసెంబ్లీలో సస్పెన్షన్ వేటు సరికాదని పూర్తిగా రేవంత్ రెడ్డి అడుగుజాడల్లో ఉండటం బాధాకరమని ఆయన అన్నారు.స్పష్టమైన కారణం లేకుండా జగదీశ్ రెడ్డిపై వేటు హేయమైన చర్య అని అన్నారు.ప్రజా పాలన పేరుతో... చేస్తున్న అప్రజాస్వామిక పనులను ఖండించాలని అన్నారు.రైతుల, మహిళల, వృద్ధుల పక్షాన నిలదీసిన నేతపై సర్కార్ కుతంత్రపు చర్యలపై ఆగ్రహం.జగదీశ్ రెడ్డి గొంతు నొక్కి ఏదో సాధిస్తామంటే అది సర్కార్ పిచ్చి ఆలోచన మాత్రమే అని అన్నారు.తెలంగాణ సమాజం అంతా చూస్తోంది ప్రజాక్షేత్రంలో ప్రతిదానికీ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే అని అన్నారు.జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని అయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం యొక్క గొంతు కోసింది. అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు , అక్రమ అరెస్టులు. అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్ గొంతు నొక్కడం.జగదీశ్ రెడ్డి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా అని అన్నారు.జగదీష్ రెడ్డి ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదు అలా మీరు భావిస్తే రికార్డులను చూపించాలని,సస్పెండ్ చేసిన సభ్యుని వివరణ కూడా అడగకుండా సస్పెండ్ చేయడం దుర్మార్గం అని అన్నారు.





## ఘనంగా హెూలీ సంబరాలు...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 14చౌటుప్పల్ మండల కేంద్రంలోని స్నేహ యూత్ ఆధ్వర్యంలో హెూలీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తనంతరం చిన్నపిల్లలు చే ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఉట్లు కొట్టిన వారికి 500 రూపాయలు బహుమతి అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ మాజీ బత్తుల శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుజ్జల శ్రీనివాస్ రెడ్డి, చింతల తిరుమల్ రెడ్డి,తూర్పునూరి పరమేష్ గౌడ్, తూర్పునూరి మల్లేష్ గౌడ్, మామిడి రాములు, తదితరులు పాల్గొన్నారు..



## అంబరానంటిన హెూలీ సంబరాలు

## -ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని నింపాలనే లక్ష్యం

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ హయత్ నగర్ శ్రీనివాస కాలనీలో అంబరానంటిన హెూలీ సంబరాలు, ఇంటింటికి తిరుగుతూ మహిళలను కలుపుకొని, రంగులు పూస్తూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, మహిళలు, పిల్లలు హెూలీ సెలబ్రేషన్ ను ఘనంగా నిర్వహించుకున్నారు. హెూలీ సినిమా పాటలతో పిల్లలు, పెద్దలు, మహిళలు కేరింతల ఆనందోత్సవాల మధ్య కాలనీ ప్రజలు స్నేహభావంతో కలిసి ఉండాలని, ఐక్యమత్యంతో స్ఫూర్తి, హెూలీ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని శక్తిని, నింపాలని కోరుతూ ఆనంద ఉత్సవాల మధ్యన ఘనంగా హెూలీ సంబరాలను నిర్వహించారు



## గ్రూప్ 3 ఫలితాల్లో సత్తా చాటిన యువకుడు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 14 జగిత్యాల రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామానికి చెందిన సురతాని మల్లారెడ్డి భాగ్యలక్ష్మి ల కుమారుడు అరవింద్ రెడ్డి తన ప్రతిభతో గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. ఇటీవల జరిగిన గ్రూప్ 1 పరీక్షలో విజయం సాధించిన అరవింద్, తాజాగా ప్రకటించిన గ్రూప్ 3 ఫలితాలలో రాష్ట్ర స్థాయి 103వ ర్యాంక్ ను పొందాడు. ఈ సందర్భంగా అరవింద్ తండ్రి సురతాని మల్లారెడ్డి మాట్లాడుతూ నా కొడుకుని చూసి నేను ఈ రోజు గర్వ పడుతున్నాను. ఆలూరు గ్రామానికి ఆదర్శం అన్నారు.

# మారిపోతున్న వివాహ సాంప్రదాయాలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 14

పెళ్ళికి వెళ్ళామా, కాబోయే దంపతులకు మొహం చూపించామా, క్యూలో నుంచు న్నామా ? ఇవ్వాలనుకున్న బహుమతి ఇచ్చామా, ఆసమయములో పెళ్ళి వారికి దయ కలిగి ఓ ఫోటో అంటే ఆ సమయములో ఫోటో గ్రాఫర్ ఉంటే ఫోటో తీయించుకున్నామా, అవకాశం దొరికితే ప్లేట్లు పట్టుకుని ఒకళ్ళ నొకళ్ళు తోసుకుని బఫే భోజనము చేసామా ? తిరిగి మన ఇంటికి చేరుకున్నామా, అంతే. వివాహ కార్యక్రమమా, జీలకర్ర బెల్లమా, మాంగల్యధారణా, తలంబ్రాలా, అంటే ఏమిటి? అవన్నీ మనకెందుకు వివాహ ముహూర్తం రాత్రి పది తర్వాత అయితే, స్నేహితులు, బంధువులు భోజనాలు అవ్వగానే ముహూర్తానికి ఉండకుండా మాయమవుతున్నారు. భోజనాలు చేసేవారు వెయ్యి మంది ఉంటే, ముహూర్తానికి వందమంది కూడా ఉండటం లేదు. ఫంక్షన్ హాల్ లు వివాహ సమయానికి జనాలు లేక వెల వెల బోతున్నాయి. అర కొర ముఖ్యమైన బంధువులు తప్పదురా భగవంతుడా అన్నట్లు నిద్రతో జోగుతూ తూలుతూ ఉంటున్నారు. కొందరు పెళ్ళికి పిలిచేటప్పుడే ముఖ్యమైన వారికి ఇవ్వవలసిన రిటర్న్ గిఫ్ట్ లు వారి ఇంటి దగ్గరే ముందే ఇచ్చేస్తున్నారు. వివాహానికి వచ్చిన వారు కూడా పెళ్ళికి ముందే ఏర్పాటు చేస్తున్న రిసెప్షన్ టైములో వారివ్వదల్చుకున్నది వారి చేతిలో పెట్టేసి , ఆ భోజనము కానిచ్చేసి కంటికి కనపడకుండా మాయమవుతున్నారు.మారుతున్న కాలంతో పాటు అందరూ మారాలేమోవివాహం నూతన వధూవరులను ఆశీర్వదించడం ఈ రోజుల్లో ముఖ్యం కాదు. వెళ్ళామా లేదా, సమర్పించుకు న్నామా లేదా, ఫోటోలో ఒక్కసారి క్లిక్ అయి హాజరు అయినట్లు నిరూపించుకుంటే చాలు.ఈ మధ్యనే ఒక వివాహానికి వెళ్ళాను. వివాహం పూర్తి కాకుండానే జీలకర్ర బెల్లం తంతు పూర్తికాగానే మాంగల్యధారణ కూడా జరగకుండానే ఎవరో తరుము కొస్తున్నట్లుగా కనీసం ఎవరూ పిలవకుండానే అందరూ భోజనాలకి పరిగెత్తుతున్నారు. తాపీగా కూర్చుని పెళ్ళి చూస్తున్న నా దగ్గరకి నా స్నేహితుడు వచ్చి పద పద ఏమిటి అలాగే కూర్చున్నావు?



కాసేపు ఆగితే ఆకులే తినటానికి మిగిలేది “ అంటూ నన్ను కూడా లాక్కెళ్ళాడు. భోజనాలు బఫేలు వెళ్ళగానే స్టార్ హెూటల్స్ లో ఇచ్చినట్లు మెనూ కార్డు చేతిలో పెట్టారు. తీరా మెనూకార్డు చూసాక కళ్ళు బైర్లు కమ్మాయి. 58 ఐటమ్స్. అందులో 8 రకాల స్వీట్స్. 3 ఫ్రై కూరలు. 3 మామూలు కూరలు. ఇంకా ఎన్నెన్నో రకరకాలు. విపరీతమైన వృథా జరిగింది . ఆధరబాధరగా వడ్డించేసుకుని అలా పారేస్తుంటే తిండి కూడా సయించలేదు. వివాహాల్లో ఇంత విపరీతమైన దుబారాలు అవసరమా?తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి




## నేటి నుండి అంగన్వాడీ కేంద్రాలకు ఒంటిపూట..

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 14

ఎండల తీవ్రత దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాలకు నేటి నుండి ఒంటిపూట బడి నిర్వహించలి అని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉదయం 8 గంటల నుంచి 12:30 వరకు అంగన్వాడి కేంద్రాలను నిర్వహించాలని ఆదేశం



## అంబరాన్నంటిన రంగుల సంబరాలు

### రాయికల్ లో హెూలీ సందడి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 14 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లో హెూలీ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్నా,పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంగుల పండగలో మునిగిపోయారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని హెూలీ సందడిని మరింత రంగుల మయం చేశారు. గల్లీ గల్లీలో రంగుల పాటలు మారుమ్రోగాయి. పరస్పరం రంగులు చల్లుకుంటూ, ఆనందోత్సాహాలతో హెూలీ ఆటలు ఆడారు. పిల్లలు రకరకాల రంగులతో ముద్దుగా ఆటలు ఆడుతుండగా, యువకులు రంగుల పిచికారీలతో ఉత్సాహం చూపించారు. రాయికల్ అంతటా రంగుల హంగులతో పండగ సందడి నెలకొంది. హెూలీ ఆనందాన్ని పంచుకుంటూ, అందరూ ఒకరినొకరు పలకరించుకుని పండగకు కొత్త శోభ తెచ్చారు. రంగుల మయమైన రాయికల్ హెూలీ సంబరాలతో అంబరాన్నంటింది. అల్లీపూర్, కిష్టంపేట లోహెూలీ సంబరాలు రాయికల్ మండలం అల్లీపూర్, కిష్టంపేట గ్రామంలో చిన్నారులు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ కేరింతలు చేసుకుంటూ ఒకరికొకరు హెూలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



## తగ్గేదేలే.. మళ్లీ భారీగా పెరిగిన

## బంగారం, వెండి ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో తాజా రేట్లు ఇవే

పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరగుతున్న పరిణామాల ప్రకారం ధరలు కొన్ని సార్లు పెరిగితే మరికొన్నిసార్లు తగ్గుతుంటాయి.. అయితే.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డు స్థాయిలో ధరలు ఎగబాకుతున్నాయి..పసిడి, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరగుతున్న పరిణామాల ప్రకారం ధరలు కొన్ని సార్లు పెరిగితే మరికొన్నిసార్లు తగ్గుతుంటాయి.. అయితే.. గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డు స్థాయిలో ధరలు ఎగబాకుతున్నాయి.. అయితే.. గత ఏడాదికాలంలోనే పసిడి ధర 38 శాతం పెరిగినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో తాజాగా గోల్డ్, సిల్వర్ ధర పెరిగింది. శనివారం (15 మార్చి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.82,310, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.89,790 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,03,100 గా ఉంది. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.11,00 వరకు పెరగగా, అదే 24 క్యారెట్లపై రూ.1200 వరకు పెరిగింది. వెండి ధరలు కూడా లక్ష మార్కును దాటి పరుగులు పెడుతున్నాయి. అయితే.. ఈ ధరలు ప్రాంతాల ప్రకారం మారుతూ ఉంటాయి..దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూడండి..బంగారం ధరలు..హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,310, 24 క్యారెట్ల ధర రూ.89,790 గా ఉంది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.82,310, 24 క్యారెట్ల ధర రూ.89,790 గా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.82,460, 24 క్యారెట్ల ధర రూ.89,940 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.82,310, 24 క్యారెట్ల ధర రూ.89,790 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.82,310, 24 క్యారెట్ల రేటు రూ.89,790 గా ఉంది.బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.82,310, 24 క్యారెట్ల ధర రూ.89,790 గా ఉంది.వెండి ధరలు..హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,12,100విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,12,100ఢిల్లీలో వెండి కిలో ధర రూ.103,100 లుగా ఉంది.ముంబైలో రూ.103,100 గా ఉంది.బెంగళూరులో రూ.103,100లుగా ఉంది.చెన్నైలో రూ.1,12,100 లుగా ఉంది. కాగా, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# కలిసొచ్చిన అదృష్టం రూ.10 వేల సిప్‌తో చేతికి రూ.2 కోట్లు

ఇది లార్జ్, మిడ్-క్యాప్ ఈక్విటీ ఫండ్ల వర్గంలోకి వస్తుంది. ఈ స్కిమ్‌ను మార్చి 11, 2005న ప్రారంభించారు. ఇది బాటమ్-అప్ స్టాక్ పెట్టుబడి వ్యూహాన్ని ఉపయోగిస్తుంది. ఈ ఫండ్ భవిష్యత్తులో సంపన్నులు అయ్యే అవకాశం ఉన్న మిడ్‌క్యాప్ కంపెనీల షేర్లలో పెట్టుబడి పెడుతుంది.. మీరు లక్షాధికారి కావాలనుకుంటున్నారా? అలా అయితే, ఈ వార్త మీ కోసమే. చాలా మంది నేరుగా స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడానికి బదులుగా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెడుతున్నారు . మ్యూచువల్ ఫండ్లలో %ూఝూ%ల ద్వారా లక్షాధికారిగా మారడం సాధ్యమే. కానీ దానికి క్రమశిక్షణ, ఓర్పు, సరైన వ్యూహం అవసరం. అలాంటి ఒక నిధి కెనరా రోబెకో ఎమర్జింగ్ ఈక్విటీస్ ఫండ్. ఈ పథకం వల్ల కేవలం రూ.10 వేల %ూఝూ% పెట్టుబడిదారులు మాత్రమే లక్షాధికారులు అయ్యారు.కెనరా రోబెకో ఎమర్జింగ్ ఈక్విటీ ఫండ్ 20 సంవత్సరాలలో నెలకు కేవలం రూ.10,000 %ూఝూ%ని రూ.1.9 కోట్లుగా మార్చింది. ఆ పెట్టుబడిదారుడు ఈ పథకంలో నెలకు రూ.10,000 చొప్పున 10 సంవత్సరాలు పెట్టుబడి పెట్టి ఉంటే నేడు డబ్బు విలువ రూ.28.47 లక్షలు అయ్యేది.ఈ స్కీమ్ మార్చి 2005లో ప్రారంభం:స్కీమ్ అంటే ఇది కదా మావ.. రూ.12 లక్షల పెట్టుబడితో రూ.3.60 కోట్లుఇది లార్జ్, మిడ్-క్యాప్ ఈక్విటీ ఫండ్ల వర్గంలోకి వస్తుంది. ఈ స్కిమ్‌ను మార్చి 11, 2005న ప్రారంభించారు. ఇది బాటమ్-అప్ స్టాక్ పెట్టుబడి వ్యూహాన్ని ఉపయోగిస్తుంది. ఈ ఫండ్ భవిష్యత్తులో సంపన్నులు అయ్యే అవకాశం ఉన్న మిడ్‌క్యాప్ కంపెనీల షేర్లలో పెట్టుబడి పెడుతుంది.ఈ ప్లాన్‌లో పెట్టుబడి ఎక్కడ ఉంది?ఈ మ్యూచువల్ ఫండ్ పథకంలో ఐసిఐసిఐ బ్యాంక్, ఇండియన్ హెూటల్స్, భారత్ ఎలక్ట్రానిక్స్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు ఉన్నాయి. ఇదే సమయంలో నెలకు రూ.10 వేల చొప్పున సిప్ చేసిన వారికి ఇన్నేళ్లలో చేతికి రూ. 2 కోట్ల వరకు రావడం విశేషం. చాలా వరకు సిప్ పెట్టుబడుల కోసమే జనం ఆసక్తి చూపిస్తుంటారు. ఇక 2025, జనవరి 31 వరకు ఈ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్ ఈక్విటీల్లో 98.30 శాతం పెట్టుబడులు పెట్టగా.. 1.70 శాతం ఇతర ఆస్తుల్లో పెట్టుబడులు పెడుతుంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ అలొకేషన్ విషయానికి వస్తే.. ఈ ఫండ్ లార్జ్ క్యాప్ స్టాక్స్‌లో 46.84 శాతం, మిడ్ క్యాప్ స్టాక్స్‌లో 35.32 శాతం, ఇతర అసెట్స్‌లో 1.70 శాతం, స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో 16.15 శాతంగా వాటా ఉంది.కేవైసీ పూర్తి చేయండి: %ఖజ% ప్రక్రియను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో పూర్తి చేయండి. కమ్యూనికేషన్ లోపాలను నివారించడానికి మీ సంప్రదింపు




వివరాలు సరిగ్గా ఉన్నాయని నిర్ధారించుకోండి.మీ సౌలభ్యాన్ని బట్టి సరైన నిధిని ఎంచుకోండి:మీ రిస్క్ ప్రొఫైల్ ప్రకారం.. మ్యూచువల్ ఫండ్‌ను ఎంచుకోండి. ఈక్విటీ ఫండ్, డెట్ ఫండ్ లేదా మల్టీ-అసెట్ ఫండ్. మ్యూచువల్ ఫండ్లను అధిక రిస్క్ నుండి తక్కువ రిస్క్ వరకు వర్గీకరిస్తారు. మీ సౌలభ్యాన్ని బట్టి సరైన నిధిని ఎంచుకోండి.మీరు మ్యూచువల్ ఫండ్‌ను ఎంచుకున్న తర్వాత మీరు సిప్ ఫ్రీక్వెన్సీని నిర్ణయించుకోవాలి. రోజువారీ, వార, నెలవారీ లేదా వార్షికంగా ఎంచుకోవాలి. మీ ఆదాయం, ఖర్చుల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకోండి.గమనిక: ఏవైనా పెట్టుబడి లాభాలు లేదా నష్టాలకు టీవీ9 బాధ్యత వహించదు. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. పెట్టుబడి పెట్టే ముందు అన్ని ప్రాజెక్టు సంబంధిత పత్రాలను పూర్తిగా చదవండి. అలాగే నిపుణుల సలహాలు, సూచనలు తీసుకోవడం చాలా ముఖ్యం. మరిన్ని బిజినెస్ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి